TIMES OF VARTHA (24-10-2025)_times of varha main (13-2).qxd 10/24/2025 6:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 24 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 85 పేజీలు 08 వెల : 6/-


# జూబ్లీహిల్స్‌లో సత్తా చాటాలి

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్‌కు భారీ మెజారిటీ వచ్చేలా ప్రయత్నం చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్టపాలన పట్ల మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని వివరించారు. ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీషీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకుంటారనే విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో, బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మహమూద్‌అలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, చామ కూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మెన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేతకు ఇన్‌చార్జీలు రిపోర్ట్ చేశారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణ కు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశానిర్దేశం చేశారు.

# ఆసియాన్ సదస్సుకు వర్చువల్‌గా హాజరు

### ప్రధాన మంత్రి నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ:** మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో అక్టోబర్ 26 నుంచి 28 వరకు జరగనున్న ఆసియాన్ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వ్యక్తిగతంగా హాజరు కావడం లేదు. బదులుగా వర్చువల్‌గా పాల్గొంటారని అధికారికంగా ప్రకటించారు. మోడీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ భారత దేశానికి ప్రాతినిధ్యం వహించను న్నారు. ఈ నిర్ణయాన్ని ప్రధాని మోడీ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహింతో ఫోన్‌లో ఆత్మీయ సంభాషణ అనంతరం , మోడీ మలేసియాకు ఆసియాన్ ఛైర్మన్‌షిప్ అభించినందుకు అభినందించారు. ఆసియాన్ కూటమిలో భారత్‌తోపాటు అమెరికా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా, తదితర దేశాలు చర్చల్లో పాల్గొననున్నా యి . మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్ , వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. షెడ్యూల్ సమస్యల వల్లనే మోడీ ఈ సదస్సుకు హాజరు కాలేకపోతున్నట్టు తెలుస్తోంది. దీంతో ట్రంప్ మోడీ భేటీపై వచ్చిన ఊహాగానాలకు తెరపడినట్లయింది.

## అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం



6లో..

# తెలంగాణ రైజింగ్ 2047కు సహకరించండి

### హైదరాబాద్‌లో సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్

### సీఎం రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల భేటీ



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్** హైదరాబాద్‌లో అమెరికాకు చెందిన ప్రధాన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సౌత్‌వెస్ట్ ప్రతినిధి బృందం ప్రకటించడం పట్ల సీఎం ఎ. రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సౌత్‌వెస్ట్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లారెన్ వుడ్స్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ టామ్ మెరిట్, లీగల్ కౌన్సెల్ హెడ్ జాసన్ షయింగ్, హెచ్‌ఈఎక్స్ అడ్వైజరీ గ్రూప్ నుంచి సార్థక్ బ్రహ్మ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. తమ వ్యాపార వ్యూహ పరిణామానికి మద్దతుగా హైదరాబాద్‌లో గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించాలని ఎంచుకున్న సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ సీనియర్ నాయకత్వాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. హైదరాబాద్ వద్ధి కథను వివరిస్తూ, రాష్ట్ర "తెలంగాణ రైజింగ్ 2047" విజన్‌లో భాగంగా, 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక దార్శనికతను ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్‌తోపాటు సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్‌రెడ్డి ఇందులో పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలపై నిర్ణయం

- 3న హైకోర్టు ఇచ్చే తీర్పును అధ్యయనం చేయాలి
- 7న క్యాబినెట్లో చర్చించి నిర్ణయం
- బీసీలకు 42శాతం .. ప్రభుత్వ లక్ష్యం




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. నవంబరు మూడో తేదీన హైకోర్టులో ఈ కేసుపై విచారణ జరగనున్న నేపథ్యంలో ఆ తీర్పు ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది.నవంబరు 7న మంత్రివర్గం మరోసారి సమావేశమై స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో గురువారం రాత్రి మంత్రివర్గ సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ బలరామ్‌నాయక్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని పొంగులేటి తెలిపారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లామని, హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు సూచించిందని, ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం తిరిగి హైకోర్టును ఆశ్రయించిందని వెల్లడించారు. నవంబరు 3న ఈ కేసు హైకోర్టులో విచారణకు వస్తుందని తెలిపారు. ఆ రోజున ఇచ్చే తీర్పును ఏడున కేబినేట్ సమావేశంలో చర్చించి స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలుపై చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా శ్రీశైలం నుంచి ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్లగొండకు నేరుగా గ్రావిటీ, టన్నెల్ ద్వారా కృష్ణా జలాలను తీసుకురావాలనే సంకల్పంతో ఎస్ఎల్‌బీసీ మొదలు పెట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. మొత్తం 44 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణానికి గాను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 32 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ ఫ్లోరైడ్ బాధితులకు మంచినీటిని అందించే ప్రయత్నం చేయలేదని అన్నారు. పదేళ్ల పాలనలో కేవలం రెండున్నర కిలోమీటర్ల టన్నెల్ పనులు మొక్కుబడిగా చేసి చేతులు దులిపేసుకున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయాలని సంకల్పించిందని తెలిపారు. కాంట్రాక్టు ఏజెన్సీకి ఎదురైన సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించి ముందుకు తీసుకెళ్తోందన్నారు. ఈ ఏడాది జరిగిన దురదృష్టకరమైన సంఘటనలో 10-11 మంది ప్రాణాలు పోయాయని ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతి పొడవైన ఈ సొరంగ మార్గాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని పట్టుదలతో ఉన్నామని, ఇప్పటికే 80 శాతం వరకు నిధులు ఖర్చు చేశామని తెలిపారు.

## వైన్ షాపుల లొకేషన్లపై సందేహాలు..

# అన్ని రోడ్ల పైనేనా?



4లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 24-10-2025



# ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ నిరంతర అభివృద్ధి

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి**

**నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వాటిని అధిగమిస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని గౌతమ్ నగర్ లో రూ.3.46 కోట్ల వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్,సీసీ డ్రైన్స్,ఆర్.సీ.సీ స్లాబ్ కల్వర్ట్ ల నిర్మాణాలకు,ఎల్లమ్మగుట్ట అమ్మ వెంచర్ లో రూ.కోటి 19 లక్షల చేపట్టనున్న సీసీ రోడ్లు,బిటీ రోడ్ల నిర్మాణ పనులకు, న్యాల్ కల్ రోడ్డులో రూ.3.43 కోట్ల రూపాయలతో వరద నీటి కాలువలు,బీటీ రోడ్లు,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాలపల్లిలో రూ.37 లక్షలతో ఉర్దూ మీడియం కళాశాల మరమ్మతు పనులకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందు బాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయి స్తున్నామని అన్నారు. జిల్లాను పారి శ్రామికంగా, వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసి కట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. నిజామాబాద్ నగరంలో మంజూరైన పనులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో నుడా చైర్మన్ కేశవేణు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాడుదాం'

**పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి

శాస్త్రీయ విద్య సాధన కై ఉద్యమించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఘనపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యార్థులకు ఉపయోగపడే విధానాలను విద్యలో ప్రవేశపెట్టడం లేదని, కేంద్ర ప్రభుత్వం విద్యలో శాస్త్రీయంగా ఉన్న సైన్స్ పాఠ్యాం శాలను తొలగిస్తూ అశాస్త్రీయ పాఠ్యాంశాలను పెడుతూ విద్యార్థుల మెదళ్లను కలుషితం చేస్తున్నారని, ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని, ప్రభుత్వ స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పనకై విద్యకు అధిక సంఖ్యలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు అక్షయ్, గౌతం రాజ్, రాకేష్, హుస్సేన్, వంశీ తదితదిరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికల ప్రక్రియ పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సైక్లింగ్ ఎంపికలు పూర్తయ్యాయి. నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ లోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో ఈ ఎంపికల ప్రక్రియ జరిగింది.ఎంపికలో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిన ఉత్తమ సైక్లిస్ట్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు పంపు తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు.ఈ ఎంపిక పోటీలు బాలురు,బాలికలు అండర్ 14,16,18 విభాగంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జొయెస్ థామస్,ఇంచార్జ్ డివైఎస్ఓ పవన్ కుమార్, ప్రశాంత్, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు అఫ్సర్,దుర్గా మల్లేష్,గడ్డం రవి,నరేశ్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శబరిమలకు మహాపాద యాత్ర..

**2వ సారి కాలినడకన బయలు దేరిన అయ్యప్ప భక్తుడు వినోద్ స్వామి..**

**అభినందనలు తెలిపిన ఆర్కే రాజు గురు స్వామి, సుధీర్ శర్మ,**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడకన బయలుదేరిన ఓ భక్తుడు. 9వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా 2వ సారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన, వినోద్ స్వామి, శ్రీధర్మశాస్త్ర సంస్థ గడ్డం వెంకటేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో బాలానగర్ హెచ్ ఏ ఎల్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి స్వామీ ఇరుముడి కట్టారు. అనంతరం బాలానగర్ ఈ సేవ అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహించి, శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా వినోద్ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలిజాల యాదగిరి గురుస్వామి, మురళీధరన్ గురుస్వామి ఆర్ కే రాజు గురు స్వామి, సుధీర్ శర్మ, బండారి నవీన్ గౌడ్, శ్రవణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు..

# బీసీ సంఘాలు రాజ్ భవన్ ముట్టడి..

**బీసీ నాయకుల ను ముందస్తు అరెస్ట్ చేసిన కూకట్ పల్లి పోలీస్ లు..**



టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

బీసీ సంఘాలు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా కూకట్ పల్లి పోలీస్ లు ముందు జాగ్రత్తగా, బీసీ నాయకులను అరెస్ట్ చేసారు.అరెస్ట్ అయినవారిలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బీసీ వికస సమితి అధ్యక్షులు, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం భాషెట్టి నర్సింగ్ రావు,ఓ బి సి కాంగ్రెస్ అధ్యక్షులు, తూమ్ సంతోష్ కుమార్, ఐ ఎన్ టి యు సి కూకట్ పల్లి నరసింహ యాదవ్, బీసీ వికాస్ సమితి గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ చిలక ప్రకాష్ ముదిరాజ్, బీసీ రాజ్యం అధ్యక్షులు సుధాకర్ యాదవ్,గణేష్,లను అరెస్టు చేయడం జరిగింది కూకట్ పల్లి సిఐ,మూసాపేట్ ఎస్సై అరెస్ట్ చేసిన నాయకులను సొంత పూచికత్తు పై విడుదల చేయడం జరిగింది.

# టియుసిఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయన్నారు. కానీ మనదేశంలో కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదని, కనీసం గౌరవం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నదన్నారు. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకొచ్చే కుట్రలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. యూనివర్సిటీ, కేజీబీవీ, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి తదితర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మికుల హక్కులు, చట్టాల గురించి, పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాల పట్ల అవగాహన కోసం కార్మికులను మరింత చైతన్య పరచడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. నవంబర్ 5న జానకంపేట్ లోని ఎస్.కె కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బి. మల్లేష్, కోశాధికారి పి. సాయరెడ్డి నాయకులు కే. గంగాధర్, కే. గణేష్, ఎం. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా సహాయం చేయగలం కానీ వారి కుటుంబానికి మానసిక గాయాన్ని ఎవరు పూడ్చలేరు

**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన**

**మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 2 లక్షలు అందజేత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కుటుంబానికి పెద్ద దిక్కు అయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయగలం కానీ వారి కుటుంబానికి జరిగిన మానసిక గాయాన్ని ఎవరు పూడ్చలేరని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఇటీవల హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున కోటి రూపాయలు పరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నిజామాబాద్ పట్టణంలో 300 గజాల ఇంటి స్థలం అందిస్తున్నాం అన్నారు. ప్రమోద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం అన్నారు. నిజామాబాద్‌లో రౌడీషీటర్ దాడిలో వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పోలీసు వర్గాల్లో కొంతమేర ఉపశమనం కలిగించిందన్నారు. ప్రమోద్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన త్యాగం పోలీసు శాఖ గౌరవాన్ని పెంచి ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెరిగిందన్నారు. పోలీస్ శాఖ సిబ్బంది భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు నివారించేందుకు పోలీసులకు ప్రభుత్వం నైతిక బలం అందిస్తుందన్నారు. ప్రమోద్ కుటుంబానికి అందించే ఈ సాహాయం ఆయన చేసిన సేవలకు ప్రభుత్వ గౌరవ సూచకమని, ఇది పోలీసు శాఖలో ప్రతి సభ్యుడికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రమోద్ త్యాగం పోలీసు వ్యవస్థలో కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిపోతుందని ఆయన కొనియాడారు.

# గో రక్షకుడు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని కఠినం గా శిక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రశాంతతను చెడగొట్టడానికి దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రశాంత్ సింగ్ లాంటి హిందువులపై అసత్య ప్రచారం చేయడాన్ని హిందూ సమాజం గుర్తిస్తుందని అన్నారు. హత్య యత్నం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ప్రతి కుటుంబానికి నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందే వరకు విశ్రాంతి తీసుకోను

**నగరంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో**

**ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తూ నగరంలోని పలు ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు శ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశవ్ వేణు హాజరయ్యారు. ఈ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా కేటాయించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజల ఆశయాలు నెరవేర్చడం, నగరంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ధ్యేయం అన్నారు. ప్రతి వార్డు, ప్రతి వీధిలో మౌలిక వసతులు అందించడమే నా లక్ష్యం అని, ఇందూరు నగరం లో డ్రెయిన్ లేకపోవడం,రోడ్లు బాగాలేకపోవడం వంటి సమస్యలు ఉండకూడదన్నారు. అభివృద్ధి కోసం శంకుస్థాపన చేసిన ప్రధాన పనులు ఈ విధంగా ఉన్నాయి. గౌతమ్ నగర్ ఉర్దూ పాఠశాల సమీపంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు, అమ్మా వెంచర్ బ్రిడ్జ్ సమీపంలోని యెల్లమ్మ గుట్టలో సీ.సీ. రోడ్ పనులు, రేడియో స్టేషన్ సమీపం లోని న్యాల్కల్ రోడ్‌లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్, సీ.సీ రోడ్ పనులు, ఉర్దూ గర్ల్స్ జూనియర్ కాలేజ్ మలపల్లిలో కాలేజ్ అభివృద్ధి పనులు, ధర్మపురి హిల్స్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు, హబీబ్ నగర్ బోధన్ రోడ్‌లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు,తీన్ కమాన్, నిజాం కాలనీ, అర్సాపల్లి ప్రాంతాలలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు.ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని, నిజామాబాద్ నగరాన్ని మరింత శుభ్రమైన, సుందరమైన, ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే నా కల అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసం వినియోగించబడుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందే వరకు విశ్రాంతి తీసుకోను అని అన్నారు.ఈ కార్యక్రమాలలో నగరంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ అధికారులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేను అభినందించారు.

# త్వరలో మహారాష్ట్రకు సీఎం రేవంత్‌రెడ్డి!

**ఆ రాష్ట్ర సీఎం ఫడణవీసను కలవనున్న తెలంగాణ సీఎం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి త్వరలో మహారాష్ట్రకు వెళ్లనున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకం పనుల పునరుద్ధరణలో భాగంగా 150 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడానికి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమ్మతి కోరనున్నారు. వారం, పది రోజుల్లో ఈ పర్యటన ఉండే అవకాశముందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాగా, 150 మీటర్లతో బ్యారేజీ నిర్మాణంతో ఏర్పడే ముంపునకు సంబం ధించి అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఈ ముంపుపై పుణెలోని కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్) అధ్యయనం కూడా చేసింది. 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే 288.01 ఎకరాలు ముంపునకు గురవుతాయని, 149 మీటర్ల ఎత్తుతో కడితే 770.53 ఎకరాలు, 150 మీటర్లతో కడితే 1467.92 ఎకరాలు ముంపునకు గురవుతాయని సీడబ్ల్యూపీఆర్ఎస్ లెక్క తేల్చింది.

TIMES OF VARTHA (24-10-2025)_times of varha main (13-2).qxd 10/24/2025 6:52 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 24-10-2025


# ‘డియర్ ఫ్రాంక్లిన్’ నాటికలో విజయ్ విద్యార్థులకు ప్రథమ స్థానం

## నవంబర్ లో జరిగే దక్షిణ భారత డ్రామా ఫెస్టివల్ - 2025కు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

రాష్ట్రస్థాయి డ్రామా పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విజయ్ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు. విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ భారత డ్రామా ఫెస్టివల్ - 2025 పోటీలలో భాగంగా ఎస్సీఈఆర్టీ సహకారంతో హైదరాబాదులోని గోదావరి ఆడిటోరియంలో ఇటీవల రెండు రోజులపాటు ఈ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా యావత్ తెలంగాణ రాష్ట్రంలోని 28 జిల్లాల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. అయితే విజయ్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న రాజ్ కరణ్ రెడ్డి, ప్రేరణ, హర్షవర్ధన్, విజితేంద్రియ, అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న రోహన్ రెడ్డి, రోషన్, నిహాల్ కృష్ణ, కృతిక వీరంతా “ఉమెన్ ఎంపవర్మెంట్” మహిళా (సాధికారత) అనే అంశంలో “డియర్ ఫ్రాంక్లిన్” అనే నాటికను జిల్లా స్థాయిలో ప్రదర్శించి అగ్రస్థానంలో నిలిచారు. దీంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజయ్ హై స్కూల్ విద్యార్థుల బృందం రాష్ట్రస్థాయిలోనూ అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో నవంబర్ నెలలో బెంగళూరులో జరగనున్న దక్షిణ భారత పోటీలకు అర్హత సాధించారు. ఈ నాటకానికి పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి దర్శకత్వ బాధ్యతలు వహించగా పదవ తరగతి విద్యార్థి ట. విజితేంద్రియ లైటింగ్, మ్యూజిక్ మేనేజ్మెంట్ కు సహకారం అందించారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల బృందాన్ని విజయ్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత,సొసైటీ తారా చౌదరి అభినందించారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు లక్ష్యంగా.పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు హాజరయ్యారు.

# రక్త దానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రక్త దానంచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వల కొరత ఉందనే సమాచారం మేరకు రక్తదానం చేసినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్పింగ్ హ్యాండ్ ద్వారా సభ్యులు రక్త దానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న మాట్లాడుతూ..ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు.రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.యువత ఇలాంటి మంచి కార్యక్రమాలలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాఘవేంద్ర ,అక్షయ పటేల్, శివ ,కేశవ,జాయిల్, సాత్విక్ నవీన్ ,శివ, శివరాజ్ తదితరులు రక్తదానం చేశారు.

# ఆసిఫ్ ను పరామర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ ప్రాంతంలో పాత నేరస్థుడు రియాజ్ చేతిలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ ఆసిఫ్ ఖాన్ ను రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసిఫ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ను హత్య చేసిన పాత నేరస్థుడు రియాజ్ ను పోలీసులు పట్టుకోవడంలో ఆసిఫ్ చూపిన తెగువ, కనబర్చిన ధైర్య సాహసం ప్రశంసనీయమని చైర్మన్ తారిక్ అన్సారీ అభినందించారు. రియాజ్ దాక్కున్న ప్రదేశాన్ని పోలీసులకు తెలియజేయడంతో పాటు, అతడిని పట్టుకునే క్రమంలో ఆసిఫ్ పోలీసులకు ధైర్యంగా సహకరించారని అన్నారు. రియాజ్ కత్తితో దాడి చేయడంతో ఆసిఫ్ ఖాన్ తీవ్రంగా గాయపడ్డాడని గుర్తు చేశారు. యువత ఆసిఫ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, నేరాలపై పోరాటంలో భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసులు, బాధ్యత గల పౌరులు కలిసి పని చేయడం అవసరమని అన్నారు. కాగా, ఆసిఫ్ ఖాన్ ను హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించడంతో పాటు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పోలీసు శాఖను చైర్మన్ తారిక్ అన్సారీ అభినందించారు.

# ఖమ్మం బోనకల్ రహదారి అభివృద్ధికి 83.75 కోట్లు మంజూరు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



జిల్లా ప్రజల దీర్ఘకాల స్వప్నం సాకారం దిశగా ఆంపద్ధతిలో ఖమ్మం-బోనకల్, రోడ్(2 10 మీటర్ల వెడల్పుతో నిర్మాణానికి 83.75 కోట్లు మంజూరు.ఈ రహదార ద్వారా ఖమ్మం జిల్లాలో రవాణా, వ్యవసాయ, వాణిజ్య రంగాల అభివృద్ధికి మరింత ఊపు వస్తుంది.

# మాక్లూర్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





## గొట్టిముక్కలలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను, గొట్టిముక్కలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీ స్కూల్ ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు.భోజనం తయారు వినియోగించే ఆహార పదార్థాలు,సరుకులు,కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కాగా, పాఠశాలలో తుది దశలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఏ.ఈ ఉదయ్ కిరణ్ కు సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కాగా,మాక్లూర్ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, రికార్డులలో పొందుపర్చిన వివరాలను తనిఖీ చేశారు.నిర్దేశించిన విధంగా వివరాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్,సంబంధిత అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా కొనసాగేందుకు వీలుగా అవలంభించాల్సిన పద్ధతుల గురించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు.వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లులకు తరలించి,ట్రక్ షీట్లు తెప్పించుకోవాలని,వేగంగా ట్యాబ్ ఎంట్రీలు జరిపించాలని ఆదేశించారు.

# విద్యార్థినిలతో బస్సులో ప్రయాణించిన పోచారం, కాసుల...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని ఎస్ ఆర్ ఎన్ కె కళాశాల నుండి గురుకుల వసతి గృహ విద్యార్థినుల విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో విద్యార్థినులతో కలిసి ప్రయాణం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్కాసులబాలరాజు.ఈ నెల 14 తేదీ ఉదయంబాన్సువాడ పట్టణం నుండి తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యంలో బాన్సువాడ - నిజామాబాద్ ప్రధాన రహదారి దుర్కి శివారులో గల ఎస్ ఆర్ ఎన్ కె కళాశాల వద్ద రహదారిపై బాన్సువాడ వైపు వెళ్లవలసిన బస్సు కొరకు నిలబడి ఉన్న విద్యార్థినులను గమనించి తక్షణమే బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్తో ఫోన్ లో మాట్లాడి ఉదయం తిరిగి సాయంత్రం బస్సు సర్వీసులను ఏర్పాటుచేయాలనిఆదేశించించారు. గురువారం నాడు ఆకస్మికంగా బస్సు సర్వీసులను తనిఖీ చేసి విద్యార్థినిలతో పాటు బాన్సువాడ జూనియర్ కళాశాల వరకుబస్సులోప్రయాణించివిద్యార్థినిలతోకాసేపుముచ్చటించారు.తాము ఎటువంటి ప్రయాణ ఇబ్బందులు పడకుండా కాలేజీ వరకు వెళ్తున్నామని, తమ సమస్యపై స్పందించి తమ ప్రయాణ ఇబ్బందులను దూరంచేసిన పోచారం కి విద్యార్థినిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, థాంక్యూ సార్ అంటూ కాలేజీకి వెళ్తున్న విద్యార్థినులను చూసి పోచారంచాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



# కులంను చూసి ఓటు వేయకండి.. వ్యక్తిని చూసి ఓటు వేయండి..



## కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో గురువారం ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో కులాన్ని చూసి ఓటు వేయకుండా ,వ్యక్తి గుణాన్ని చూసి ఓటు వేయాలని అన్నారు. అప్పుడే ఆవ్యక్తి అందుబాటులో ఉండి, ప్రభుత్వపతకాలు అర్హులకు అందజేస్తారని అన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు స్థలముండి ఇండ్లు లేనివారు ప్రతిఒకరు నిర్మించుకోవాలని,దానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తున్నదని,అందులో కొంతమొత్తం వేసుకొని ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. చదువుతోనే అన్నిసాధ్యం చదువులేనిది ఏది సాధ్యం కాదని, ప్రతిఒకరు తమపిల్లలను తప్పకుండ చదివించాలన్నారు. ఇల్లు కుటుంబం సరిగా ఉండాలంటే ఇంటి ఇల్లాలు, యజమాని ఉన్నదానిలో కొంచెం పొదుపు పాటించాలని సూచించారు. పిల్లలపట్ల దృష్టి సారించి వారు చదువుతున్నారలేదా, అని ఒకకంట కనిపెట్టాలని సూచించారు. గ్రామాలలో గంజాయి లాంటి మత్తుపదార్థాలకు యువత ఆకర్శితులవుతున్నారని, మత్తుకి దూరంగా ఉంచడం, వారిని సన్మార్గంలో నడిపించడం కుటుంబ సభ్యుల బాధ్యతని సూచించారు. కార్యక్రమంలో ఎం ఆర్ ఓ శేఖర్,ఎం డి ఓ బ్రహ్మానందం ఆర్ ఐ షఫీ, వివిధ శాఖల అధికారులు,లబ్ధిదారులు,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిచ్చేశ్వరరావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిచ్చేశ్వరరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పిచ్చేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిచ్చేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ తారాచంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-10-2025
4

## వైన్ షాపుల లొకేషన్లపై సందేహాలు..

# అన్ని రోడ్ల పైనేనా?

- యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు పాలసీ లేని ఎక్సైజ్ వైన్ షాపుల నోటిఫికేషన్?
- వైన్ షాప్, సిట్టింగ్ రూమ్‌ల లొకేషన్స్ తెలపకుండనే దరఖాస్తులు తీసుకోవడం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రూల్ 12 కు విరుద్ధం
- సామాజిక భద్రత పక్కనపెట్టి
- వైన్, సిట్టింగ్ రూమ్ స్థానం ఎంచుకునే స్వేచ్ఛ లైసెన్స్ దారుడికి ఇస్తే ప్రజా విశ్వాసానికి దెబ్బతీసినట్లే కదా?
- ఎక్సైజ్ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్లు వైన్ షాప్, సిట్టింగ్ రూమ్ పెట్టుకొనే మున్సిపల్ వార్డ్ లో ప్రదేశం/ గ్రామం వంటి వివరాలను చూపించకుండానే దరఖాస్తుల స్వీకరణ.
- ప్రజా ప్రయోజనాల తలుపులను మూసిన ఎక్సైజ్ శాఖ అధికారులు?
- జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని పట్టణ ప్రజల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లాలోని 82 వైన్ షాపుల కోసం దరఖాస్తు కోరిన నోటిఫికేషన్ చర్చనీయంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఏ4 వైన్ షాపులో వాటి అనుబంధంగా సిటింగ్ రూమ్‌ల ఏర్పాట్ల కోసం ఔత్సాహికుల నుండి దరఖాస్తులను కోరిన విషయం తెలిసిందే ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 2776 దరఖాస్తులను స్వీకరించింది. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ ఆ శాఖ అధికారులు ఎక్సైజ్ చట్టాలు, రూల్స్ లలో పేర్కొన్న నియమాలు, గైడ్లైన్స్, పారదర్శకత, మూల సూత్రాలను ఆ శాఖ అధికారులు గతం లో ప్రకటించిన నోటిఫికేషన్ లో చూపిన ప్రతి షాప్ లొకేషన్ ల వివరాలు చూపకుండానే దరఖాస్తులను స్వీకరించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ యాక్ట్ అనుసరించి నోటిఫికేషన్ లో ప్రకటించిన ప్రతి షాప్ లొకేషన్, స్పష్టమైన స్థల వివరాలను ప్రజా క్షేత్రంలో ఉంచి వారి నుండి అభ్యంతరాలు, దూర నియమాలు, ట్రాఫిక్ మరియు భద్రత అంశాలను పరిగణలలో తీసుకొని ఆషాప్ ల లొకేషన్/ వార్డు/గ్రామం తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది. ఇవేమీ నోటిఫికేషన్ లో చూపించ కుండానే,కేవలం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో షాప్ నెంబర్. 1,2,3,4,5,6,7,8,9,10, అనాజి పురం, అని చూపుతు అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. చట్టం ప్రకారం జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి, బస్టాండ్‌ల పక్కన, ముందు, ఫుట్ పాత్, మార్కెట్ యార్డ్ మూలల వద్ద వైన్ షాపు దుకాణాలను తెరిస్తే మందు కొనుగోలు చేసే కస్టమర్లు గుంపులు గుంపులుగా రహదారుల మీదికి వచ్చే పరిస్థితులను నోటిఫికేషన్ లో చూపాల్సి ఉండే. అంతేగాక ప్రతి వైన్ షాప్ స్పష్టమైన స్థల వివరాలను ప్రజా అభ్యంతరాలు, దూర నియమాలు, ట్రాఫిక్ మరియు భద్రత అంశాలను తీసుకునేందుకు పబ్లిక్ డుమీన్ లో పెట్టి అభ్యంతరాలను కోరాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ జారీ చేసే ముందు గుర్తించిన వైన్ షాప్ లొకేషన్ లను రూల్ 5 (2) రూల్ 27(1) ప్రకారం అధికారులు షాప్ నెంబర్, షాప్ లొకేషన్ ముందస్తుగా నోటి ఫై చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో చర్చించాల్సి ఉండే. వైన్ షాప్ లైసెన్సీ కు డ్రా లో అలాట్ అయ్యే షాపును ఎక్కడ పెడితే అక్కడ పెట్టుకోవచ్చా అన్న అంశాన్ని ముందస్తుగా యాదాద్రి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయతీ నుండి కామర్షియల్ జోన్ మ్యాప్లను తెప్పించి చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సింటుంది. అధికారులు గుర్తించిన స్థలాల వివరాలను కలెక్టర్ కు సమీర్పించాల్సి ఉంటుంది. అంతేగాక లైసెన్సీలు పెట్టుకోవాల్సిన షాప్ పాయింట్ల లిస్టును తయారు చేయాల్సి ఉంటుంది. అధికారులు గుర్తించిన వైన్ షాప్ పాయింట్ల పై పబ్లిక్ నుండి అభ్యంతరాలను కోరాల్సి ఉంటుంది ఈ నిబంధనలను ఎక్సైజ్ అధికారులు పాటించిన అనంతరం. జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ లేక డ్రాలో వైన్ షాప్ దుకాణాలను పొందిన లైసెన్సీ అధికారులు గుర్తించిన పాయింట్లో మాత్రమే షాపులు తెరీయాల్సి ఉంటుంది. అయితే ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ ప్రక్రియను పరిశీలించకుండా లైసెన్సులను మంజూరు చేస్తే ఎక్సైజ్ ప్రొసీడియల్ వాయిలెంట్ కిందికి వస్తుందన్న విషయాన్ని గమనించక పోవడం విశేషం. అయితే రూల్ 5,25 ప్రకారం లైసెన్సీకి కేవలం షాప్ నెంబర్ లు మాత్రమే చూపి షాప్ లొకేషన్ చూపకుండా లైసెన్స్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్న విషయాన్ని గమనించాల్సి ఉంటుంది. అయితే లైసెన్సీ తనకు అనుకూలంగా షాప్ ను మార్చుకోవాలంటే రూల్ 27 ప్రకారం కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ నుండి అనుమతి పొందిన తదనంతరమే అతనికి వెసులుబాటు ఉంటుంది.అంతేగాక రూల్ 25 (3) ప్రకారము లైసెన్సీ జాతీయ రహదారి, పబ్లిక్ రోడ్డు పక్కన,లేదా రెసిడెన్షియల్ ఏరియాలలో, హాస్పిటల్, పాఠశాలలో, టెంపుల్స్ నుండి 100 నుండి 220 మీటర్ల దూరంలో షాప్ పెట్టడం జరుగుతుందా లేదా అన్న విషయం అధికారులు పరిశీలించాలి.అంతేగాక డ్రాలో షాప్ పొందిన వైన్ షాప్ లైసెన్స్ హోల్డర్ తనకు తానే తనకు అనుకూలంగా ఉన్న స్థలంలో షాపు పెట్టే అధికారం జీవో ఎంఎస్ నెంబర్ 86/2023 చట్టం ప్రకారము ఏర్పాట్లు చేయాల్సింటుంది. ముఖ్యంగా వైన్ షాపులో రోడ్ల పక్కన లేదా రెసిడెన్షియల్ ఏరియాలకు దూరంగా, హాస్పిటల్స్ స్కూల్స్, టెంపుల్స్ లకు వంద నుండి 250 మీటర్ల దూరంలో ఎక్సైజ్ చట్టాలు మరియు రూల్స్ ప్రకారం ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాల్సింటుంది. అంతేగాక రూల్ 25, 26 ప్రకారము రిటైల్ వైన్ షాపులు మున్సిపాలిటీలలో గుర్తించబడ్డ కమర్షియల్, మిక్స్ జోన్లలో మాత్రమే ఏర్పాటు చేయాలి, కానీ రెసిడెన్షియల్ జోన్లలో వైన్ షాప్ ల ఏర్పాటుకు చట్టం అనుమతించదు. అంతేగాక వైన్ షాప్ లైసెన్స్ రూల్స్ 2021 రూల్ 5, రూల్ 25 ప్రకారం లైసెన్స్ పొందిన హోల్డర్ ఎక్కడ పడితే అక్కడ షాప్ ను, ఏర్పాటు చేసుకునే



అధికారం లేదు కానీ ఎక్సైజ్ అధికారుల ఇతర అధికారుల సమన్వయంతో టౌన్ ప్లానింగ్ రూల్స్ 1967 అనుసరించి కమర్షియల్ జోన్లలో మాత్రమే వైన్ షాప్ సిట్టింగ్ రూములను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు లైసెన్సీలు తాత్కాలికంగా రూల్ ప్రకారం షాప్ తెరిచి, తర్వాత లొకేషన్ పర్మిషన్ పేరుతో మరోచోట ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలను చేస్తుంటారు కానీ షాప్ ప్రిమిసెస్ చేంజ్ చేసే అధికారం కేవలం ఎక్సైజ్ కమిషనర్ కు మాత్రమే ఉంటుంది. రూల్ 27 ప్రకారం చేంజ్ ఆఫ్ ప్రిమిసెస్ కోసం ఎక్సైజ్ కమిషనర్ అనుమతి లేకుండా చేంజ్ చేయటానికి చట్టం అనుమతించదు. సెక్షన్ 31 ప్రకారము ఏ లైసెన్స్ అయినా అతని షాప్ ప్రీమిసెస్ చట్ట ప్రకారమే ఉంటుంది.అంతేగాక లైసెన్సీ రూల్ 25 (3) ప్రకారము రాష్ట్ర హైవే, లేక నేషనల్ హైవే రోడ్డు మిడిల్ నుండి 100 మీటర్లు లేక ప్రజల ఫ్రీ మూమెంట్ గ్రహించి అనుమతించాల్సి ఉంటుంది. వీటన్నిటిని యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ అధికారులు ప్రజల అభ్యంతరాల అవకాశాలను తొలగించి లైసెన్సీదారులకు అధికారులు ఇచ్చిన స్వేచ్ఛ ఆధారంగా ఎక్కడపడితే అక్కడ, రహదారుల పక్కన, గృహవాసాల మధ్య అంతేగాక భువనగిరి ఎమ్మెల్యే ఖమ్మం అనిల్ కుమార్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగదేపూర్ చౌరస్తా వెడల్పు (యాక్సిడెంటల్ డెత్ కార్నర్ పక్కన, భువనగిరి బస్టాండ్ నల్గొండ రోడ్డు పక్కన,, ఎమ్మెల్యే ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ పక్కన, వైన్ షాప్,సిటింగ్ రూమ్ లను ఏర్పాటు చేసే అవకాశం ఉందని పట్టణ ప్రజలు జిల్లా కలెక్టర్ తో విన్నవించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ షాపుల డ్రా ముందు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా అలట్ చేసే షాపుల లొకేషన్ ల వివరాలను తెప్పించుకొని ప్రజా భద్రతతో పాటు ఎక్సైజ్ చట్టాలను కాపాడాలని పట్టణ ప్రజలు కలెక్టర్ తో వేడుకుంటున్నారు. వైన్ షాప్, సిట్టింగ్ రూమ్ అనుమతులు పొందిన వారు జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కన షాప్ లను ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ తీసుకోవాలని అంతేగాక పట్టణ ప్రజల భద్రతను కాపాడాలని కోరుతున్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మర్యాదపూర్వక సేవలు అందించాలని ఆదేశాలు

### "ప్రతి బస్సులో మర్యాద, ప్రతి సేవలో విశ్వాసం"

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఆర్టీసీ ప్రయాణికులకు మర్యాదపూర్వక సేవలు అందించాలని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టీ. జోష్నా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన సేవలను అందించడం ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని, ఉన్నత అధికారుల మేరకు ప్రయాణికులకు ప్రతి బస్సు లోని డ్రైవర్, కండక్టర్లు నమస్కారించి వారిని పరిచయం చేసుకొని అట్టి సర్వీస్ వివరాలు, గమ్యస్థానం చేరు సమయం తెలుపుతూ టీజీఎస్ఆర్టీసీ బస్సు లో ప్రయాణిస్తునందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని క్షేమంగా గమ్యస్థానానికి చేర్చడం తమ బాధ్యత అని తెలుపుతూ ఎల్లప్పుడు టీజీఎస్ఆర్టీసీ బస్సులోనే ప్రయనించమని మరో మారు వారికి ధన్యవాదాలు తెలుపుతారని అన్నారు.

## పర్యావరణ అధ్యయనానికి ఆధునికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు

### కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కేర్ డిగ్రీ కళాశాలలో బి సి ఏ విద్యార్థులు వారి సాధారణ సబ్జెక్టు అయిన పర్యావరణ అధ్యయనానికి వారి కంప్యూటర్ విజ్ఞానాన్ని జోడించి అద్భుతమైన అనిమేషన్ వీడియోలు నిర్మించారు. కేవలం పాఠాలు చెబితే గుర్తుండడం చాలా కష్టం కానీ అదే పాఠాన్ని దృశ్య శ్రవణంగా మారిస్తే అది విద్యార్థులు ఎప్పటికీ మరువలేరని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ అన్నారు. కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఆస్మా బి సి ఏ విద్యార్థులచే (ఈవీఎస్) పర్యావరణ అధ్యయనం సబ్జెక్టుపై విద్యార్థులచే అనిమేషన్ వీడియో తయారు చేయించి ప్రదర్శన చేయించారు. డిగ్రీ విద్యార్థులు పర్యావరణ అధ్యాయాన్ని, సబ్జెక్టును చాలా అవలీలగా తీసుకుంటారు కానీ చాలా సాధారణ విషయం అయిన పర్యావరణ అధ్యయనానికి ఆధునికత జోడించడంతో ఒక అద్భుతమైన సబ్జెక్టుగా మారిందని కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ అన్నారు. ఈ విధంగా ప్రతి సబ్జెక్టుకు ఆధునికతను కంప్యూటర్ పరిజ్ఞానాన్ని జోడిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఆస్మా, విద్యార్థులు శాబాజ్, అర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష

### కలెక్టర్ ను అభినందించిన ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు, ఏ.పీ.ఎంలు, ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, ఐ.కె.పి కేంద్రాల ఇంచార్జ్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మోస్రా తహసిల్దార్ కార్యాలయం నుండి వీ.సీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ధాన్యం కొనుగోళ్ళ కోసం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేసిన విస్తృత ఏర్పాట్ల గురించి సంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ ను అభినందించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ సెగ్మెంట్ పరిధిలోని వర్ని, రుద్రూర్, చందూర్, మోస్రా, కోటగిరి మండలాల పరిధిలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా కొనసాగుతున్నాయని అన్నారు. అయితే రుద్రూర్ మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులతో అనుసంధానం చేయలేదని ప్రస్తావించగా, గురువారం రోజున టాగింగ్ చేశామని కలెక్టర్ తెలిపారు.

## విద్యుత్ భద్రతా నియమాలు పాటించండి

### ఏడీఈకె నగేష్ కుమార్ పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు వినియోగ దారులు,ముఖ్యంగా రైతులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి ఏడీఈ కె. నగేష్ కుమార్ కోరారు. గురువారం ఎడపల్లిలోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్ భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఈ కె. నగేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వదులుగా ఉన్న లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, వంగిన స్తంభాలు, లైన్ క్రాసింగ్ వంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించిన వెంటనే తమ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్ లేదా లైన్‌మెన్‌కు సమాచారం అందించాలని వినియోగ దారులను, రైతులను, విద్యార్థులను కోరారు.ఈ విధంగా సహకరించడం ద్వారా జీరో ఆక్సిడెంట్ లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగస్వాములు కావాలని సూచించారు. భారీ వర్షాలు లేదా గాలి దుమారాల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే ఏఈలకు తెలియజేయాలన్నారు.తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టు కోకూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఎటువంటి అతుకులు లేకుండా,ఇనుప రేకుల గుండా వెళ్లకుండా చూసుకోవాలన్నారు.కరెంట్ పోల్‌లకు బట్టలు ఆరేయడానికి ఇనుప వైర్ దండెంలను కట్టకూడదని.సెల్ ఫోన్ ఛార్జింగ్ చేస్తున్నప్పుడు దానిని ఉపయోగించరాదన్నారు.గృహాలలో నాణ్యమైన వైరింగ్ వాడాలని సూచించారు.రైతులు తమ స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఇనుప విద్యుత్ పరికరానికి సరిగా ఎర్తింగ్ చేయాలని సూచించారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా కరెంట్ పనులను సొంతంగా చేసుకోకూడదని,సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912కు డయల్ చేయాలని ఏడీఈ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ కిషోర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ కూడా పాల్గొని విద్యుత్ భద్రతా అంశాలను వివరించారు.జడ్పీహెచ్ఎస్, ఉర్దూ మీడియం హెడ్ మాస్టర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

జన్నారం మండలం మొర్రిగూడ రాఘవేంద్ర రైస్ మిల్ సమీపంలోని ప్రధాన రహదారి పై గురువారం ద్విచక్ర వాహనం బొలెరో ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్నూరు మండలానికి చెందిన దోషన్లో అంకన్న (50 )శ్రీరామ్ మూతిరామ్( 55) ద్విచక్ర వాహనం మీద ఉట్నూరు నుంచి జన్నారం వస్తున్నారు. అదే సమయంలో జన్నారం నుంచి ఉట్నూరు వెళుతున్న బొలోరో వాహనం ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి.

## మహిళా స్వచ్ఛ వర్కర్‌లు సత్ ప్రవర్తన కలిగి ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

మహిళా సెక్స్ వర్కర్లు సత్ ప్రవర్తన కలిగి ఉండి మెరుగైన జీవిత పై దృష్టి సారించాలని మునిసిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణ అన్నారు.గురువారం బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి హెచ్ఐవి నివారణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అడ్వకేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళా స్వచ్ఛ వర్కర్లు తమ వృత్తిని ఎన్నో ఇబ్బందులకు గురవుతూ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.కావున వారు వృత్తి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా వృత్తి నుంచి విరమించుకొని వేరే వృత్తిని ఎంచుకున్నట్లయితే వారికి మెప్మా ద్వారా వృత్తిశిక్షణను ఏర్పాటు చేస్తామన్నారు. వృత్తి శిక్షణ అనంతరం వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. బోధన్ పాత బస్టాండ్ ఏరియాలో మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని కొంతమంది వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని వెంటనే ఆక్రమణలపై రిపోర్టు ఇవ్వాల్సిందిగా తన సిబ్బందిని తాను ఆదేశించానని అన్నారు.త్వరలోనే అక్రమ ఆక్రమణలను తొలగిస్తా మన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన టౌన్ సిఐ వెంకట్ నారాయణ మాట్లాడుతూ.మహిళా సెక్స్ వర్కర్లు సత్ప్రవర్తనను కలిగి వారి వృత్తిని కొనసాగించాలని ఎప్పుడైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలన్నారు. ఇరువర్గాల ఘర్షణ సందర్భంలోనే పోలీసుల జోక్యం ఉంటుందన్నారు.సెక్స్ వర్కర్ల పిల్లలు ఎవరైనా మంచి చదువులు చదివి ఉంటే ఉద్యోగాలు కానీ వృత్తి శిక్షణ కానీ అవసరమైనట్లయితే




స్నేహ సొసైటీని సంప్రదించి తమ సహకారాన్ని కూడా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రి కన్స్ట్రక్షన్ కార్యదర్శి సిద్దయ్య బోధన్ టౌన్ ఎస్ఐ భాస్కరాచారి ఉమెన్ ఏఎస్ఐ, బోధన్ ఫ్రూట్ వండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ నయీమ్, స్నేహ టి ఐ కౌన్సిలర్ అన్విత, జిఎన్ఎమ్ మౌనిక అవుట్ రీచ్ వర్కర్లు పీర్ ఎడ్యుకేటర్లు మరియు మహిళా సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-10-2025
5

## ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో ఖో మహిళా పురుషుల జట్ల ఎంపికలు పూర్తి


### పిట్లం జిల్లా పరిషత్ హై స్కూల్లో సన్నద్ధ శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో ఖో సీనియర్ మహిళా పురుషుల ఎంపికలు పూర్తయ్యాయి. కామారెడ్డి లో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 328 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో సుమారు 150 మంది మహిళలు, 178 మంది పురుషులు పాల్గొన్నట్లు అసోసియేషన్ కార్యదర్శి అతీఖుల్లా తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది క్రీడాకారులు పురుషుల విభాగంలో, 20 మంది క్రీడాకారులు మహిళా విభాగంలో ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25 నుంచి నవంబర్ 5 వరకు పిట్లం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించే శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. అనంతరం తుది జట్టును ఎంపిక చేసి నవంబర్ 6 నుంచి 9 వరకు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే 58వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు పంపుతామన్నారు. ఈ ఎంపికల ప్రక్రియ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డివైఎస్ఓ రంగా వెంకటేశ్వర్ గౌడ్, కామారెడ్డి జిల్లా స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్యదర్శి హీరాలాల్, నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బిల్లా అనిల్, అధ్యక్షుడు జి. వి. భూమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ అతీఖుల్లాహ్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేశ్వరావు, ఫిజికల్ డైరెక్టర్లు కవిత, సుజాత, సాయిబాబు, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ : పోచారం, కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన ఇంటి వద్ద గురువారం నాడు జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలం, బీర్కూర్ మండలం, నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నస్రుల్లాబాద్, వర్ని మండలాల, మోస్ర మండల కేంద్రంలో మోస్ర మండల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 155 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. లబ్ధిదారుల వివరాలు.. బాన్సువాడ పట్టణంలోని 16మంది లబ్ధిదారులకురూ. /-16,01,856. బాన్సువాడ గ్రామీణ మండలం 33మందిలబ్ధిదారులకురూ. /-33,03,828. బీర్కూర్ మండలం 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/-.నసురుల్లబాద్ 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/-. వర్ని మండలం 40 మంది లబ్ధిదారులకు రూ. 40,04,640 /-. మోస్ర మండలం 14 మంది లబ్ధిదారులకు రూ. 14,01,624/-.మొత్తం 155 లబ్ధి దారులకు రూ. 1,55,17,980 పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్, వర్ని, మోస్ర,మండలాల ప్రజా ప్రతి నిధులు నాయకులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ సామర్థ్యం పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి /బిక్కనూర్



కామారెడ్డి జిల్లా లింగాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పి టి ఆర్) సామర్థ్యాన్ని 3.15 ఏం వి ఏ నుండి 5.0 ఎం వి ఏ కు పెంచే పనులు విజయవంతంగా పూర్తి చేయబడినాయి. ఈ కార్యక్రమం ద్వారా సబ్‌స్టేషన్ మొత్తం సామర్థ్యం 15.0 ం 13.15 ఎం వి ఏ నుండి (25.0 ఎం వి ఏ) గా పెరిగింది. నూతన పి టి ఆర్ ను విజయవంతంగా ఛార్జింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ శ్రావణ్ కుమార్ , కామారెడ్డి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈఎటఆర్ ఎన్‌హాన్స్‌మెంట్ వలన దేవునిపల్లి, లింగాపూర్ మరియు కృష్ణాజివాడి గ్రామాలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించబడుతుంది. పై పనుల కోసం రూ. 1 కోటి వ్యయం చేయబడింది. అదేవిధంగా, నరసన్నపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నరసన్నపల్లి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ మార్పు పనులు కూడా పూర్తి చేయబడినాయి. ఈ పనుల కోసం రూ. 15 లక్షలు వ్యయం చేయబడింది. దీని ఫలితంగా నరసన్నపల్లి గ్రామానికి విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయి. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) కామారెడ్డి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి, డివిజనల్ ఇంజనీర్ ( ఎం ఆర్ టి విభాగం) శ్రీ నాగరాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి శ్రీ కిరణ్ చైతన్య, మరియు ఇతర విభాగాల అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విజయ్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన డీఈవో



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జిల్లా, రాష్ట్రస్థాయి నాటిక పోటీలలో ప్రథమ స్థానం సాధించి దక్షిణ భారత స్థాయి నాటిక పోటీలకు ఎంపికైన విజయ్ హైస్కూల్ విద్యార్థులను నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ అభినందించారు. ఎస్సీఈఆర్టీ సహకారంతో విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మ్యూజియం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి నాటిక పోటీలో నిర్వహించగా విజయ్ హై స్కూల్ విద్యార్థుల బృందం ఉమెన్ ఎం పవర్మెంట్ (మహిళా సాధికారత) అనే అంశంపై "డియర్ ఫ్రాంక్లిన్" నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక ప్రదర్శన జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో అత్యు త్తమ నాటికగా ఎంపికై ప్రథమ స్థానాన్ని నిలబెట్టుకుంది. దీంతో నవంబర్ లో బెంగళూరులో జరగనున్న దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజయ్ హై స్కూల్ కరస్పాండెంట్ వి. ప్రభాదేవి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించి వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజ మాన్యాన్ని ప్రత్యే కంగా అభినందించారు. ఈ అకాడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపల్ పి. విజేత, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్,విద్యార్థులు

## ఆదమరిస్తే అంతే సంగతులు

### హై లెవెల్ వంతెన వద్ద పొంచి ఉన్న ప్రమాదం



ములుగు, అక్టోబర్ 23, టైమ్స్ ఆఫ్ వార్త :

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ సమీపంలో మారేడు గుండ చెరువు వద్ద రోడ్డుపై నిర్మించిన హై లెవెల్ వంతెన ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూపాయలు 1 కోటి 40 లక్షలు మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. అయితే బ్రిడ్జి నిర్మాణం కోసం వెచ్చించిన నిధులు సరిపోకపోవడంతో పనులు అసంపూర్తిగా వదిలివేయడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణానికి రెండు వైపులా గైడ్వాలు నిర్మాణం జరగలేదు. ఇరువైపులా కూడా మట్టిపోయకపోవడంతో వాహన చోదకులకు నరకయాత నవుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు మారేడు గుండా చెరువు మత్తడి పోయడంతో వచ్చిన వరద నీరు కారణంగా బైపాస్ రోడ్డు పై నుండి వెళ్లలేని పరిస్థితి ఉంది. వాహనాలు వెళ్ళకపోవడం ప్రజలు ఇబ్బంది పడడం చూసిన వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు స్పందించి రోడ్డుకి ఇరువైపులా స్వచ్ఛందంగా మొరం పోయించి లెవెల్ చేశారు. అయినప్పటికీ రోడ్డంతా గుంతల మయంగా ఉండి ఇరువైపులా రక్షణ చర్య లేకపోవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధులు అదనంగా మంజూరు చేయించి అసంపూర్తి పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### హెల్త్ సబ్ సెంటర్, ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో వెలుగు పల్లి గ్రామంలో 15 ఆర్థిక సంఘం నుండి విడుదలైన రూ. 20 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ కు, భూమి పూజ చేశారు. అనంతరం తుంగతుర్తి మండలంలో కేంద్రంలో నిర్మించిన 20 లక్షల సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసి, పలువురి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల సొంతింటి కలలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో విద్య, వైద్య ఆరోగ్య రంగాల బలోపేతం కోసం కృషి చేస్తుంది అన్నారు. చాలా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, త్వరలో పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, పంచాయతీరాజ్ డి ఇ లింగా నాయక్, ఏఈ మహేష్, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, సమిధాన్ కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కుమార్, పెద్ద బోయిన అజయ్, కొండరాజు, గంగరాజు, వెలుగు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వాసం వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఆంగోతు సోమ్లా నాయక్, తుంగతుర్తి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, మల్లెపాక సుమన్, బొంకూరి నాగయ్య, బొంకూరి రమేష్, మరికంటి అశోక్, జలంధర్, హేమ్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ రూరల్

ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గురువారం గుండారం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు గుడ్లు, పాలు, బాలామృతం, స్నాక్స్ వంటి నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేస్తోందని చెప్పారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 33 అంగన్వాడి భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాత భవనాలకు మరమ్మత్తులు, లైటింగ్, బాత్రూములు, వంటగదుల సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మినీ అంగన్వాడి సెంటర్లలో పనిచేస్తున్న టీచర్లను అప్గ్రేడ్ చేసి సమాన వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని, నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. తరువాత పోషకాహార పదార్థాలు తయారు చేసిన అంగన్వాడి టీచర్లకు బహుమతులు ప్రధానం చేశారు. గర్భిణీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఐసీడీఎస్ పీడీ రసుల్ బీ, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల అదృశ్యం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం కోటయ్య క్యాంపు గ్రామంలో ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైనట్టు ప్రజలు చెబుతున్నారు. దీపావళి సెలవు సందర్భంగా ఇంటికి వెళ్లిన విద్యార్థులు బుధవారం తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాలకు వచ్చి వదిలి వెళ్ళినట్టు సమాచారం. సుదులంతాండ గ్రామానికి చెందిన కిరణ్ 9వ తరగతి బెల్లా నాయక్ తాండ చెందిన రవీందర్ 9వ తరగతి ఇద్దరు విద్యార్థులకు వారి వారి తల్లిదండ్రులు ఆశ్రమం పాఠశాలలో వదిలి వెళ్ళినట్టు సమాచారం. విద్యార్థులకు వదిలి వెళ్ళిన తర్వాత ఇద్దరు విద్యార్థులు కనిపించకపోవడంతో ప్రిన్సిపల్, వెతుకులాట ప్రారంభించారు. ఈ విషయం వారి తల్లిదండ్రులు చెప్పడంతో వారు సైతం వెతుకులాట ప్రారంభించారు. బుధవారం అదృశ్యమైన విద్యార్థులు గురువారం వరకు వారి ఆచూకీ తెలియక పోవడంతో హైరానా పడ్డారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల సిబ్బంది,ప్రిన్సిపాల్ వర్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఎస్ఐ హుటాహుటిన స్పందించి వెతుకులాట ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్లక్ష్యమే విద్యార్థులు అదృశ్యానికి ప్రధాన కారణం....

వర్ని మండలం కోటయ్య క్యాంపు గ్రామంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో ఇద్దరు విద్యార్థుల అదృశ్యం వెనుక వార్డెన్ ,ప్రిన్సిపాల్ ,సిబ్బంది నిర్లక్ష్యం తీవ్రంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాలకు వదిలి వెళ్ళిన తర్వాత వారిపై ఆజమాసి పెట్టవలసిన ప్రిన్సిపాల్ వార్డెన్ పెట్టకపోవడం చాలా దారుణం అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ కు మాట్లాడడంతో తమ నిర్లక్ష్యం ఏమీ లేదని పిల్లల తల్లిదండ్రులు వదిలి వెళ్ళిన తర్వాత వారే వెళ్ళిపోవడం జరిగిందని పొంత లేని సమాధానం ఇవ్వడం జరిగింది. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు ఆచూకీ లభ్యం. వర్ని మండలం కోటయ్య క్యాంప్ గ్రామంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు ఆచూకీ గురువారం మధ్యాహ్నం లభించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. వర్ని ఎస్ఐ పోలీసులు ఎంతో చాకచక్యంగా విద్యార్థులు ఆచూకీ తెలుసుకోవడంలో,విషశకృషి అందించడం పట్ల సేవలకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## చిన్నారులకు ఆశీర్వచనాలు




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలో లచ్చగూడెం గ్రామానికి చెందిన గోరింకల రాంబాబు చారి-విజయలక్ష్మి దంపతుల కుమార్తె పుష్పలంకరణ,వేడుక-కుమారుడ పంచ కట్టు వేడుక కి వచ్చి చిరంజీవులను ఆశీర్వదించటం జరిగినది. కార్యక్రమానికి చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాము పాల్గొన్నారు.

# "అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం"

### బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి తేరుకుని విచ్ఛిన్న పాలనను సరిదిద్దుతూ పాలనను గాడిలోకి తెచ్చాం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అభివృద్ధికి మారుపేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి తేరుకుని విచ్ఛిన్న పాలనను సరిదిద్దుతూ పాలనను గాడిలోకి తెచ్చాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గురువారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, స్థానిక అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రజా పాలనలో భాగంగా నిజామాబాద్ పట్టణంలో 22 కోట్ల 69 లక్షల 36 వేల రూపాయలతో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా గౌతమ్ నగర్, ఉర్దూ పాఠశాల సమీపంలో 3కోట్ల46 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల కోసం శంకుస్థాపన, యెల్లమ్మ గుట్ట 1కోటి 19 లక్షల 80 వేల రూపాయలతో సీ.సీ. రోడ్ పనుల కోసం శంకుస్థాపన, రేడియో స్టేషన్ సమీపం, న్యాల్కల్ రోడ్ లో 3కోట్ల 46 లక్షల 60 వేల రూపాయలతో స్టార్మ్ వాటర్ డ్రెయిన్, సీ.సీ. రోడ్ పనుల శంకుస్థాపన, ఉర్దూ గర్ల్స్ జూనియర్ కాలేజ్,మాలపల్లిలో 37 లక్షలతో కాలేజ్ అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన, 2 కోట్ల 24 లక్షల 87 వేల రూపాయలతో ధర్మపురి హిల్స్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల కోసం శంకుస్థాపన, కోటి 39 లక్షల 70 వేల రూపాయలతో హబీబ్ నగర్, బోధన్ రోడ్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల కోసం శంకుస్థాపన, 4కోట్ల 40 లక్షల 50 వేల రూపాయలతో తీన్ కమాన్, నిజాం కాలనీ, అర్సాపల్లిలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి మారుపేరన్నారు. గత పది సంవత్సరాల్లో నిజామాబాద్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారు గానీ ప్రజలకు పనికి వచ్చే పనులైతే చేయలేదన్నారు. ఈరోజు నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నూడా) నుంచి దాదాపు 23 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాం అని గుర్తు చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి తేరుకుని వారు చేసిన విచ్ఛిన్న పాలనను సరిదిద్దుతూ పాలనను గాడికి తెచ్చాం అని చెప్పారు. విద్యా వైద్యానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నిరంతర ప్రక్రియ..టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, వ్యవసాయ కాలేజ్ తీసుకువచ్చామని, నిజామాబాద్ పట్టణంలో స్థలం సేకరించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ త్వరలో నిర్మిస్తున్నామని, పేదలకు 200 యూనిట్ ఉచిత కరెంట్, 500కే గ్యాస్ సిలిండర్, నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇళ్ళు, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రైతు భరోసా, పేదలకు సన్న బియ్యం అర్హులకు రేషన్ కార్డు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదల సంక్షేమానికి బాటలు వేస్తున్నా అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కోటగిరిలో రోడ్డెక్కిన అన్నదాతలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ధాన్యం లారీలను అన్‌లోడ్ చేసుకోకుండా రైస్‌మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నారంటూ రైతులు ఆందోళనకు దిగారు. కోటగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులుమాట్లాడుతూ లోడైన లారీలను మిల్లర్లు ఖాళీ చేయడం లేదన్నారు. తరుగు వస్తుందని అలాగే ఉంచుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై ఆరబెట్టిన వడ్లు అలాగే ఉంటున్నాయన్నారు. ఎండబెట్టిన వడ్లు అకాల వర్షాలతో తడిసిపోతున్నాయని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు పేరుతో రైస్‌మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వాపోయారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం తరలింపునకు లారీల కొరత లేకుండా చూడాలని కోరారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ గంగాధర్ ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఈఅధ్యక్షుడు ఎముల నవీన్, బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవి కుమార్, హౌగిరావు దేశాయ్, రైతులు, కప్ప సంతోష్, మామిడి శీను, సాయిబాబు, చిలుకయ్య, సాదాక్, గంగారం, తదితరులు, పాల్గొన్నారు.

## సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలి

### ఓ పి ఎస్ ను పునరుద్దరించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాస్



టైమ్స్ అఫ్ వార్త - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లంకొండ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నూతనంగా నియామకమైన ఉద్యోగులతో కలిపి సుమారు నాలుగు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఉన్నారు ఇందులో దాదాపు 70% మంది ఉద్యోగులు 2004 తర్వాత నియామకమైన వారే వీరందరూ నూతన పెన్షన్ పరిధిలో అనగా సిపిఎస్ విధానాల్లోకి వస్తారు. ఇట్టి ఉద్యోగుల భవిష్యత్తు అనేది స్టాక్ మార్కెట్ పై ఆధారపడి ఉంది స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పుడు ఆర్థిక సంక్షోభానికి గురైనప్పుడు నిధులు తక్కువగా ఉన్న సందర్భాలలో వీరి యొక్క నిధులు తగ్గిపోతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు 2004 నుండి అమలు పరిచిన సిపిఎస్ వ్యవస్థను అందరూ ఉద్యోగులు వ్యతిరేకించినప్పటికీ రద్దు కాక పోవడంతో ఉద్యోగులందరూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించినట్లయితే నూతన రాష్ట్రంగా ఆవిర్భావించే రాష్ట్రంలో ఉద్యోగుల కోసం పెన్షన్ వ్యవస్థని ఓ పి ఎస్ పునరుద్ధరణ జరిగే అవకాశం ఉంటుందని అనుకున్నారు. కానీ అప్పటి ప్రభుత్వం ఉద్యోగుల గొంతు నొక్కి మళ్ళీ నూతన పెన్షన్ స్కీం వైపు మొగ్గు చూపడం జరిగింది. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు నిరాశ నిస్పృహ మిగిల్చడం జరిగింది. ఇలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను 2023 కు ముందు ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి దృష్టికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు తీసుకుపోవడం జరిగింది. దీనికి స్పందిస్తూ నూతన ప్రభుత్వం అందరికీ ఒకే రకమైన పెన్షన్ ఉంటుందని హామీ ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టో పెట్టి నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సిపిఎస్ ను రద్దు చేస్తామని ప్రకటించినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### బోర్లంలోని శమా నగర్ కాలనీలో

## ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు షహజాది తండ్రిషేక్ జమాల్ ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రతిఒక్క పేద కుటుంబానికి ఎంతగానో సహాయ పడుతుందని సొంతింటి కల నెరవేరుతుందని ఇందిరమ్మ రాజ్యంలోనేసాధ్యమని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, జూనియర్ అసిస్టెంట్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్బబ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,కాంగ్రెస్కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## బాన్సువాడ భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల కేంద్రంలోని భవిత సెంటర్లో గురువారం నాడు ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. డాక్టర్ గంగాధర్ దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చెసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వరరావు పాల్గొని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం, దివ్యాంగ విద్యార్థులకు డాక్టర్ సలాహలతో వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ టీచర్ వెంకట పద్మ , ప్రత్యేక ఉపాధ్యయులు అనిల్, ప్రవీణ్, తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

## పైలాన్ పనులను పరిశీలన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలంలోని కొదుమూరు బివందనం ఎత్తిపోతల పథకం రెండవ దశ నిర్మాణం కొరకు సుమారు 35 కోట్ల రూపాయల నిధులతో ప్రారంభించనున్న కార్యక్రమం కొరకు, నిర్మిస్తున్న పైలాన్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సంబంధిత అధికారులు పరిశీలించడంజరిగింది. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కన్నెబోయిన గోపి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల నాగేశ్వరరావు, మండల మైనార్టీసీ అధ్యక్షులు పాషా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో మక్కలు కొనుగోలు కేంద్రము సొసైటీ ప్రాంగణంలో ఈరోజు ప్రారంభించబడినది,మక్కలు క్వింటల్ మద్దతు ధర₹2400 రూపాయలు కలదు,ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ,ప్రియాంక, సిఈఓ,మహేశ్వరి,సొసైటీ సిబ్బంది నాగన్న భగవంతురెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు షేక్ పేట్ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీ షేక్ పేట్ ప్రాంతాల్లో ప్రచారంలో పాల్గొన్న షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికల ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట ఖైరతాబాద్ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## అధిక వర్షాలతో నష్టపోయిన పత్తి,పెసర,వరి పండించిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి. మడుపల్లి గోపాలరావు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సిపిఎం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను రేపల్లెవాడ, పాతర్లపాడు గ్రామాల్లో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం మధుర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో ఖమ్మం జిల్లాలో అధిక వర్షపాతం వలన రైతులు పండించిన పంటలు పెసర ,పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు దిగుబడి రాని పరిస్థితి నెలకొని ఉందని ఎకరా పత్తి కేవలం రెండు మూడు క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని ఒక్కో ఎకరానికి రైతులు పెట్టుబడి 20వేల నుండి 30 వేల రూపాయలు పెట్టి తీవ్రంగా నష్టపోయి పత్తి రైతులు ఉన్నారని, వరి పంట కూడా చింతకాని మండలం మధిర నియోజకవర్గం లో ఎండు తెగులు వచ్చి వరి పంట కూడా తీవ్ర నష్టం వాటిలిందని దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు తెలిపారని, వర్షాకాలంలో పెసర పంట కూడా రైతులకి చేతికి రాకుండా మొత్తం నేలపాలు అయిందని మొత్తం ఈ సంవత్సర కాలంలో రైతాంగానికి అప్పులు తప్ప ఏమి మిగలలేదు పంట చేతికి రాలేదు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందిస్తే రైతు కొంతమేర అప్పుల నుండి బయటపడే అవకాశం ఉందని కౌలుకి తీసుకున్న రైతులు ఉన్నారు .వారికి పెట్టుబడి నష్టం తో పాటు కవులు నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మన నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించి నష్టపోయిన పంటలను సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, ప్రారంభించిన చోట అనేక షరతులు మిల్లులు విధిస్తున్నాయని ప్రభుత్వం స్లాట్ బుకింగ్ చేస్తా ఉంది వాళ్ళు చెప్పినప్పుడే పత్తి తీసుకొని రావాలి తేమ ఉంటే మేము తీసుకోము అని ఒక మిల్లులో పత్తి గనుక తీసుకోపోతే మరి ఏమిల్లుకు తీసుకో పోయే అవకాశం లేకుండా ఆన్లైన్ సిస్టన్ని చేస్తామన్నారు ఇది పత్తి రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతోంది అని తెలియజేశారు .రైతులకు నష్టపరిహారం అందించే వరకు సిపిఎం పార్టీ పోరాటం



చేస్తుందని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించబోతున్నాం తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం కూడా ముట్టడించి రైతాంగం తరపున నిరసనని తెలియజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము ,మండల నాయకులు వత్సవాయి జానకి రాములు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కిరణ బాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు గడ్డం కోటేశ్వరరావు ,నున్న రామకోటయ్య ,మండేపూడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-10-2025)_times of varha main (13-2).qxd 10/24/2025 6:52 AM Page 7



# రక్తహీనత, పోషణా లోపం లేని మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి

**బాల్యవివాహాలు జరిపితే జైలుకు జరిపితేపంపడం జరుగుతుంది**

**పోషక ఆహార నియమాలను పాటించాలి**

**గర్భిణీ స్త్రీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**సామూహిక శ్రీమంతాలు నిర్వహణ**

**పోషణ మాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి**



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని శ్రీ శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంపూర్ణ ఆహారం, పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే పెళ్లికొడుకు ,తల్లిదండ్రులు బంధుమిత్రులు అంగన్వాడి %ాచీవీ% ల ను జైల్లో ఏస్తామన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా...పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు.అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని... వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని... తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తము రాదని.. ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు.. బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారుగర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు.ఇందులో భాగం గా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ...మహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని....గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని..ఇతరులు వినియోగం చేసుకోవద్దని...నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారుఅంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యత యుతం గా ఉంటారని... అందుకు వారిని అభినందించాలన్నారు.ప్రి ప్రైమరీ విద్య కి సంబందించి.. ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్ధమవుతుందో... అలాగే అంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు.పోషణ మాసం లో భాగం గా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీ లకు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం, ఫీడింగ్ విషయం లో జాగ్రత్త ల మీద అందరికి అవగాహన ఉండాలన్నారు.గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చివరగా శ్రీ శిశు సంక్షేమ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు.బాల్య వివాహాలు నిలిపివేయాలంటూ బ్యానర్ను ఆవిష్కరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ , ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని, విజయలక్ష్మి, ఎం సి హెచ్ డి .ఎం .ఈ లు, విజయనిర్మల, జయలక్ష్మి ,జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు,సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బోరబండ ఎన్నికల ఇంచార్జిగా ములుగు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్

**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నేపథ్యంలో బోరబండ ఇంచార్జిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బై ఎన్నికల నేపథ్యంలో బోరబండ ఇంచార్జిగా నియమితులైన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేసి అభివృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ యందు బోరబండ ఇంచార్జిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, అలాగే నా నియామకానికి కృషి చేసిన మంత్రివర్యులు దనసరి సీతక్క కి, తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ గారికి, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, అలాగే నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యక ర్తలకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అన్నారు. అలాగే జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ యందు నన్ను బోరబండ ఇంచార్జిగా నా శక్తి మేరకు నేను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసి, బోరబండ నుండి అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 26న జరిగే ఏఐటీయూసీ సభను జయప్రదం చేయండి


**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ మఖ్యనాయకుల సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య మాట్లాడుతూ కార్మికులు ఎధుర్కొంటున్న అనేక సమస్యలు, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాట రూప కల్పన చేయడానికి గాను ఈ నెల 26 వ, తేదీన వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉ న్నత పాఠశాల ఆవణలో జరిగే ఏఐటీయూసీ మండల మహసభను, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కావెంజర్లు, హమాలీ కార్మికులు, భవణ నిర్మాణ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్స్, నీరడీలు, ఆశ, అంగన్వాడీ, రెండవ ఏ,యన్, యం, లు తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు,, ఈ సమావేశంలో కొక్కుల రాజేందర్, గాలి సమ్మయ్య, జనగాం శోభ, తోట సంపత్,సంగు పోషమ్మ, నార్లగిరి సరిత, జనగాం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కోలేటికి ఘన నివాళులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని మండలం జగన్నాధపురం గ్రామటిఆర్ఎస్ అధ్యక్షులు కోలేటి రాధ తండ్రి కోలేటి గోవిందరావు కర్మ కార్యక్రమానికి హాజరైన జిల్లా టిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్ ,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య ,టిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ నాగార్జున మాజీ సర్పంచ్ కిలారి సూర్య ప్రకాష్ రావు , బండారుపల్లి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీ నాయకులు చిత్రపటానికి నివాళులర్పించారు.

# పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో ఘనంగా 'ఓపెన్ హౌస్'

**మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**



**టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో "ఓపెన్ హౌస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ ప్రారంభించారు.కార్యక్రమంలో పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు మరియు గీత స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, ఆయుధాల వినియోగ పద్ధతులు వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.ప్రదర్శనలో ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9mm పిస్టల్, ఎల్ఎమ్జీ, 303 రైఫిల్, గ్లాక్ పిస్టల్, గ్రెనేడ్ లాంచర్, అలాగే బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ తదితర విభాగాల స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత, అందులో బాగంగా అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు జిల్లాలో వివిధ కార్యక్రమాలతో నిర్వహించబడతాయి. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం, విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, అలాగే ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీరంగా నాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి , ఆర్.ఐ. శైలేందర్, ఆర్.ఎస్.ఐ.లు నరేష్, శ్రీ సుభాష్. భవాని కుమార్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాసరి వీరయ్యకి ఘన నివాళులు

**ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**

**టైమ్స్ అఫ్ వార్త - ములుగు**



హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్.సి.సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ తండ్రి గారైన దాసరి వీరయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి ములుగు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. తండ్రిని కోల్పోయి బాధపడుతున్న దాసరి సుధాకర్ ని పరామర్శించారు. ఈ కార్రృమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, దేపాక కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

**మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**




మెదక్ మండలంలోని రాజ్పల్లి గ్రామానికి సరిహద్దులోని మాల్బారీ ఫార్మ్ హౌస్ లో అక్రమంగా నిల్వ చేయబడిన 22 పిడిఎస్ బియ్యం సంచులను టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి, తదుపరి చర్యల కోసం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీ. కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యక లాపాలకు ఎవరూ పాల్పడరాదని, ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.

**పోలీస్ అమరవీరుల వారోత్సవల సందర్భంగా...**

# రోడ్ సేఫ్టీ అవగాహన, ఆటో ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



పోలీస్ అమరవీరుల వారోత్సవల (పోలీస్ కామెమొరేషన్ వీక్) సందర్భంగా ఈ రోజు నిజాంపేట్లో ఆటో డ్రైవర్లకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం మరియు ఆటో ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని రామాయంపేట్ సిఐ వెంకట రాజా గౌడ్. నిజాంపేట్ ఎస్ఐ . రాజేష్ సం యుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పై, హెల్మెట్, సీట్బెల్ట్ ఉపయోగాలు, మద్యం సేవించి వాహనం నడపరా దని, స్పీడ్ లిమిట్లో డ్రైవింగ్ చేయాలి వంటి అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో యూనియన్ ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లీల గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..

**లీల గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.**

**పేదలకు అండగా నికిస్తున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

ప్రముఖ సంఘ సేవకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో పేద ప్రజల కోసం గురువారం రోజున వంజర సంఘం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో రోగులకు ఉ చితంగా బిపి షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి ఉ చితంగా మందులు అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి లీలా గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని లీలా గ్రూప్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ మోహన్ నాయక్ రోగులకు స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులకు అనుగుణంగా మందులను అందజేస్తున్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు కానీ ఆర్థిక సహాయం, చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మండలంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్న మోహన్ నాయక్ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మాట బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ , మారుతి, వై వెంకటేశం, శ్యామల మహేష్ కోమాట సుధాకర్, నాగరాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (24-10-2025)_times of varha main (13-2).qxd 10/24/2025 6:52 AM Page 8

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పోలీసుల విధులపై అవగాహన కొరకే ఓపెన్ హౌస్

### పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పోలీసులపై ప్రజల్లో ఉన్న భయాన్ని, అపోహలను దూరం చేస్తూ, పోలీసుల విధులపై ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను (ఫ్లాగ్ డే)పురస్కరించుకొని గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు పోలీస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్, స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పని చేయు విధానం, పోలీసుల ముఖ్య విధులు, పోలీస్ యూనిఫామ్, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు, ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసుల రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే కమ్యూనికేషన్ విధానము గురించి వివరించి, విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థి విద్యార్థులు ఎంతో ఆసక్తి వ్యక్తపరుచుతూ పోలీసులతో కలిసి పోలీసు వ్యవస్థ పని తీరు గురించి తెలుసుకొని, ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, శాంతి భద్రత పరిరక్షణలో అమరులైన పోలీస్ త్యాగాలు సేవలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. సైబర్ నేరాల తీరు, సైబర్ మోసగాడు వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం తోపాటు సైబర్ నేరానికి గురైతే 1930 నెంబర్ కు డయల్ చేయాల్సిందిగా సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాల గురించి హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలను, షీ టీం పనితీరు గురించి వివరించారు. పోలీస్ విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా వివరించారు. ఓపన్ హౌస్ లో భాగంగా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా పరిచయం చేశారు. స్టేషన్లో పనిచేసే సిబ్బంది విధులు, బాధితుల ఫిర్యాదు ఇచ్చే విధానం, దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు. అదేవిధంగా పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలను, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ముఖ్యంగా డయల్ 100 విధానం గురించి క్లుప్తంగా వివరించి, కాల్ చేసిన వెంటనే పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వివరించారు. ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.






## మీడియాపై దాడులు హేయం

### ఐక్య జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



పత్రికలపై మీడియాపై దాడులు చేయడం హేయమని జిల్లాలోని ఐక్య జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లాలోని నమస్తే తెలంగాణ పత్రిక కార్యాలయం పై కొంతమంది దుండగులు బుధవారం దాడి చేయడానికి ఖండిస్తూ గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఐక్య జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నేతలు మాట్లాడుతూ, మీడియాపై జరిగే దాడిని రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణించాలని డిమాండ్ చేశారు. అన్యాయాలను నిష్పక్షపాతంగా సమాజానికి అందించే నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని తెలిపారు. ప్రశ్నించే గొంతులను అణిచివేతకు గురి చేయడం సరైనది కాదని తెలిపారు, దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియాపై దాడులకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి, జర్నలిస్టుల సత్తా చాటుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, పోలీస్ అధికారులు పత్రిక కార్యాలయం పై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ డే సందర్భంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని, మెదక్ జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడిస్తూ ౦ పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకునే పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే విధంగా రూపొందించిన తాజా మూడు (3) ఫోటోలు లేదా మూడు నిమిషాల లోపు నిడివి గల షార్ట్ ఫిల్మ్స్ పోటీల కోసం సమర్పించవచ్చని చెప్పారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 10 x 8 సైజు ఫోటోలు, వాటి సాఫ్ట్ కాపీలు (పెన్ డ్రైవ్‌లో) షార్ట్ ఫిల్మ్ (పెన్ డ్రైవ్‌లో) ఈ నెల 24-10-2025 మధ్యాహ్నం వరకు జిల్లా పోలీస్ కార్యాల యంలోని (PRO-8712529742) సెక్షన్‌కి అందజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలు ఆధారంగా రూపొందించిన అంశాలను మాత్రమే సమర్పించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం 2025 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలు, షార్ట్ ఫిల్మ్‌లే ఈ పోటీలకు అర్హమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.

## ఘనంగా సిస్టర్ షారోన్ జన్మదిన వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని సోమగూడెం సమీపంలో గల కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ ఫాస్టర్ ప్రవీణ్ సతీమణి సిస్టర్ షారోన్ జన్మదిన వేడుకలు గురువారం జిల్లాలోని కాసీపేట మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయం విద్యార్థినీల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, సంబరాలు నిర్వహించారు. అనంతరం గత సంవత్సరం పాఠశాలకు ఇచ్చిన హామీ మేరకు సిస్టర్ షారోన్ పాఠశాల యాజమాన్యానికి ఫ్యాన్లు అందజేశారు. అనంతరం సిస్టర్ షారోన్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో చదివి, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, ఎంత ఎత్తుకు ఎదిగిన ఎక్కడి నుండి వచ్చామన్నా విషయాన్ని మర్చిపోవద్దని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో కల్వరి ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పిటిసి కారుకూరి రాంచందర్, టీపీసీసీ సభ్యుడు నాతరి స్వామి, మండల నాయబ్ తహశీల్దార్ అంజయ్య, సోషల్ వెల్ఫేర్ ఏఈ, జిపిఓ స్వామి దాస్, విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైదం నరేష్, గోలేటి స్వామి, దుడం గోపాల్, దుడం మహేష్, శిలార్ ఖాన్, దుర్గం ప్రవీణ్, గుండా రాజ్ కుమార్, మారం సురేష్, అక్కిపెల్లి రాజేష్, అజ్మీరా తిరుపతి, దాగం కొండయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, కల్వరి ఫౌండేషన్ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



### పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా..

## నిజాంపేటలో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిజాంపేటలో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ వివిధ ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. పోలీస్ విధుల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

### జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాసరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ (ఎస్సై రైటింగ్ కాంపిటీషన్) నిర్వహించబడుతున్నట్లు జిల్లా పోలీస్ అధికారి డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో ౦ తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ ౦ నిర్వహించబడతాయి. 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్, 27వ తేదీ లోగా సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో బహుమతులు ప్రతి భాషలో ముగ్గురు విజేత లకు బహుమతులు ప్రదానం చేయబడతాయని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించాలని ఎస్పీ సూచించారు.
వ్యాసరచన అంశం (ఎస్సై టాపిక్): "డ్రగ్స్ మేనస్: రోల్ అఫ్ పోలీస్ ఇన్ ప్రెవేన్షన్ అండ్ హౌ స్టూడెంట్స్ కెన్ స్టే అవే ఫ్రం డ్రగ్స్ "(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

## బిజెపికి బుద్ధి చెబుతేనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత

### బీసీలకు సిపిఎం పిలుపు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధత కొరకు బిజెపి పార్టీని బోన్లో నిలబెట్టే విధంగా బీసీ ఉద్యమం జరగాలని, బిజెపికి బుద్ధి చెబితేనే బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. జిల్లాలోని చెన్నూరులో నిర్వహించిన సిపిఎం కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్ ను ఆమోదించాలని బిజెపి ప్రతినిధులు ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోరాటం, కేంద్రంలో అడ్డుకోవడం ఇది బిజెపి కుట్రలో భాగమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లు అమలుపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఉద్దేశంతో బిజెపికి ఉంటే రాష్ట్రంలోని బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు వెంటనే రాజీనామా చేసి, కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందు, జిల్లా సీనియర్ నాయకురాలు దాసరి రాజేశ్వరి, నాయకులు సామల ఉమారాణి, కరింభీ, సిడం సమ్మక్క, తుమ్మ రేణుక, రాతిపల్లి నగేష్, కే చంద్రన్న, బండారి రాజేశ్వరి, పాయిరాల రాములు, ఎం బ్రహ్మయ్య లు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ కు ఘన సన్మానం

### సన్మానించిన పట్టణ మున్సిపల్ సిబ్బంది

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణ మున్సిపాలిటీ వార్డ్ అధికారిగా పనిచేస్తున్న దొమ్మటి ప్రవీణ్ కుమార్ రాష్ట్ర తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా నియామకం పొందిన సందర్భంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపాలిటీ సిబ్బంది దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీలో వార్డు అధికారిగా సేవలందించిన సమయంలో ప్రవీణ్ కుమార్ ప్రజలకు అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని బాధ్యతయుతమైన ఉన్నత స్థానాలను సాధించాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈ వసంత్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, జూనియర్ అసిస్టెంట్ వినయ్ శామ్యూల్, ఎలక్ట్రిషన్ ఎం కుమారస్వామి, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, కాసర్ల రాజలింగు, ఎంఐఎస్ ఆపరేటర్ ఈ కుమార్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చెరువులను ఆక్రమణకు గురి కాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోనీ మల్లె చెరువు,పంద చెరువు,కొత్త చెరువులలో ఆక్రమణలను స్థానిక తహసిల్దార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చెరువులు, కాలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, చెరువులు కాలువలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ గల హద్దులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధి లోని అన్ని చెరువులని పగడ్బందీగా సర్వే చేసి ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ లలో వస్తున్న సర్వే నెంబర్స్ నెంబర్లు సబ్ డివిజన్ సహా సర్వే చేసి అందులో ఎటువంటి శాశ్వత కట్టడాలకు అనుమతులు ఇవ్వకుండా మున్సిపాలిటీ ,రెవెన్యూ ఇరిగేషన్, అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని, ఆర్ ఐ గౌస్ మహ్మద్ తదితరులున్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-10-2025
9

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, పాఠశాల తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూతశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో నిర్మాణ దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోలిండియా స్థాయి పోటీలో రాణించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, రాణించి, సింగరేణి సంస్థకు ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 61 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన అవుట్ డోర్ ఫుట్ బాల్ పోటీలకు ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ కమిటీ సభ్యుడు సివి రమణ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సీఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కోలిండియా ఫుట్బాల్ ప్లేయర్, ఏరియాలోని కాసిపేట ఒకటి గని పంప్ ఆపరేటర్ మంజీత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ముఖ్య అతిథులు క్రీడాకారులు ఆయనకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పోటీల్లో కాసిపేట 1 గ్రూప్ విజేతలుగా నిలువగా, కేకే గ్రూప్ రన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాసీపేట 1 గనిని సందర్శించిన రీజినల్ సేఫ్టీ జీఎం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




ఏరియాలోని కాసీపేట 1 గనిలో 4 సీమ్ 13 డిస్ట్రిక్ట్ లో నూతనంగా పనులు ప్రారంభించేందుకు అనుమతులు రావడంతో గనిని గురువారం బెల్లంపల్లి రీజినల్ జీఎం కే రఘుకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పని స్థలాలను పరిశీలించి, తగిన రక్షణ చర్యలు చేపట్టేందుకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. గనిలో నూతనంగా 4ఎస్ – 13 ప్యానెల్ కు అనుమతులు రావడంతో సన్నాహక ప్యానెల్ ను తనిఖీ చేసి, పని స్థలాల్లో ఉన్న ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రఘుకుమార్ మాట్లాడుతూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని అందించాలని, రక్షణతో ప్రతినిత్యం పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్పత్తిని మెరుగుపరచడానికి విలువైన సూచనలు అందజేశారు. అనంతరం కొత్తగా వచ్చిన ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, బ్లాస్టర్ ల పనితీరును పరిశీలించి, తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి భూశంకరయ్య, గని మేనేజర్ డి సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, సర్వేయర్ ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రైతు సంక్షేమంలో భాగంగా 2025 – 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యం కొరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025 – 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వివరించారు. రైతులు నిబంధనలను పాటిస్తూ తేమశాతం, తప్పు, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో 4 ఏజెన్సీలతో 31 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 91, మెప్మా పరిధిలో 7, డిసిఎంఎస్ పరిధిలో 56 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 2 లక్షల 32 వేల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం రావడం జరుగుతుందని, నవంబర్ మొదటి వారంలో వరి ధాన్యం కోతలు మొదలవుతాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లతో ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు పరిహారం చెక్కు అందజేత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని మంచిర్యాల పట్టణ పరిధిలో గల జాఫర్ నగర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులకు పరిహారం చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులు చిట్టోజు శరణ్య కు 36 వేల రూపాయల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలోని జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్టోజు శరణ్య విద్యుత్ ప్రమాదంలో తన ఇంటిని కోల్పోయినందున, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద బాధితులకు 36 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తక్షణ ఆర్థిక సహాయం క్రింద 7 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 25న మినీ జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ ట్రైనింగ్ సెంటర్ లో అక్టోబర్ 25న మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన జెవిజి మేనేజ్మెంట్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో హైదరాబాద్ ప్రాంతంలో పని చేసేందుకు 100 టెక్నీషియన్స్ (ఫ్రెషర్స్) పోస్టుల భర్తీకి ఐటిఐ (ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మిషనిస్ట్, వెల్డర్) అర్హత కలిగి 18–22 వయస్సు కలిగిన పురుషులు, మహిళ అభ్యర్థులు, 100 ట్రైనీ టెక్నీషియన్స్ (ఫ్రెషర్స్) భర్తీకి ఎస్ఎస్సి, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత కలిగి 18– 23 వయస్సు అర్హత కలిగిన పురుషులు, మహిళ అభ్యర్థులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9010584000, 8333059029, 9963452486 నెంబర్లలో సంప్రదించవచ్చునని సూచించారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సింగరేణి ఆధీనంలోకి క్రాస్ కట్ గని భూములు

## మందమర్రి ఏరియా జీఎం కు ధన్యవాదాలు

## బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల సింగరేణి క్రాస్ కట్ గని భూములు కబ్జాకు గురయ్యాయని బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గతంలో సింగరేణి మందమర్రి ఏరియా జీఎం కు వినతిపత్రం అందజేయగా, జీఎం సానుకూలంగా స్పందిస్తూ, గురువారం క్రాస్ కట్ గని భూమి మొత్తాన్ని సింగరేణి ఆధీనం లోకి తీసుకొని, ఇనుప పోల్స్, ఇనుప కంచె వేసి, భూమిని కాపాడారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ సభ్యులు మందమర్రి ఏరియా జీఎం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం ఏరియా జీఎం ని కలిసి, చుట్టుపక్కల కబ్జాయైన భూముల విషయంపై సైతం చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, జిల్లా సమితి సభ్యులు కొంకుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి అఫ్జల్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేష్, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, టిడిపి ఉమ్మడి జిల్లా కార్యదర్శి అమానుల్లా ఖాన్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల మచ్చయ్య లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి, మూత్రశాలలు సరిపడా ఉండాలని, ఫ్లోరింగ్, రూఫ్, ఫర్నిచర్ తో కూడిన భోజనశాలల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిత్యం సందర్శిస్తూ, ఆయా పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు వరం మెగా జాబ్ మేళా

## జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ

## బెల్లంపల్లి మెగా జాబ్ మేళా ప్రచార పోస్టర్ విడుదల

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో సుమారు 80 పైగా ప్రైవేట్ కంపెనీలతో మెగా జాబ్ మేళాను అక్టోబర్ 26న ఆదివారం నిర్వహిస్తున్నామని దీనిని స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల ఏఎంసీ మైదానంలో గురువారం జాబ్ మేళా ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి యాజమాన్యం, నోబెల్ ఎంపవర్మెంట్ వారిచే సంయుక్తంగా అక్టోబర్ 26న జిల్లాలోని బెల్లంపల్లి ఏఎంసీ మైదానంలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన నిరుద్యోగ యువత పోస్టర్లో ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి, పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో నిరుద్యోగులు వారికి గల విద్యార్హతలకు సంబంధించిన ఉద్యోగాలు ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, సివిల్ ఎస్ఈ రాము, జివిటిసి మేనేజర్ శంకర్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ గోగర్ల శోభన్ బాబు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
24-10-2025


# గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే..

**ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరు....**

**ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అడుగుతున్న జూబ్లీహిల్స్ ప్రజలు**





టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నడిచిన సమావేశంలో, ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి, పేద ప్రజానీకానికి కాంగ్రెస్ పాలన అంటే దీన స్థితికి తీసుకొచ్చే పాలనని అర్థమైందని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తెలంగాణ ప్రజలను గోస పెడుతున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించబోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు, మన నీళ్లు మనకి అని కొట్లాడిన చరిత్ర మనదే అని కొనియాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఎవరి పాలయ్యిందో తెలంగాణ ప్రజలు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. మోసపోతే గోసపడతామని, ఆనాడే ప్రజలకు చెప్పానని, ఇప్పుడు మందు బస్తాల కోసం చెప్పులు లైన్లో పెడతారని ఆనాడే ప్రజలకు చెప్పానని అదే పరిస్థితి వచ్చిందని కాంగ్రెస్ పాలనలో ఏది కావాలన్నా చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందని ప్రజలందరికీ ఎన్నడో చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వాలి

**సిజెఐ జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ సెమినార్..**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి



42% బీసీ రిజర్వేషన్స్ ఇవ్వాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ సవరణ చేయాలని, సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ గవాయ్ పైన జరిగిన దాడి నిరసిస్తూ సెమినార్ నిర్వహించిన కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఈ సెమినార్ కు కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ అధ్యక్షతన జరిగిన సెమినార్లో బి.చంద్రకుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి పాల్గొని మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కవాయిపై జరిగిన దాడి భారత రాజ్యాంగం, భారత పార్లమెంటు, మొత్తం భారతదేశం పైనే దాడిగా దేశ ప్రజానీక%శీ% పౌర సమాజానికి హితో చెప్పారు. దాడీ వెనకాల ఎలాంటి శక్తులు ఉన్న వెనకడుగు వేయకుండా నిందితుల్ని కఠినంగా శిక్షిస్తేనే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉంటాయని డిమాండ్ చేశారు. హక్కుల కోసం ఐక్యంగా నిలబడలని, నిందితున్ని శిక్షించే దాకా పోరాడలని పిలుపు నిచ్చారు. చెప్పుతో దాడి చేసిన సనాతన సన్నాసిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సెమినార్ లో చెప్పారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో, ఆధునిక టెక్నాలజీ కాలంలో ప్రపంచం డెవలప్మెంట్ అవుతుంటే, సనాతన ధర్మం ప్రకారం అగ్రకుల మేధావులు, సాక్షాత్తు సుప్రీంకోర్టు అడ్వకేట్ దాడి చేస్తే సరియైనదే అని చెప్పుకోవాలా, అనే ప్రశ్న దేశమంతటా, ప్రపంచమంత ప్రశ్నగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 42% బీసీ రిజర్వేషన్స్ ఇవ్వాలని 9వ షెడ్యూల్ రాజ్యాంగ సవరణ చేసి వెనుకబడ్డ బీసీ ఉపకులాల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా కమిషన్ వేసి న్యాయం చేయాలని కెవిపిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్ అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజార్టీ ఉపకులాలైన బీసీలు విద్యకు వైద్యానికి ఉద్యోగాలకు ఉపాధి అవకాశాలకు చాలా దూరంగా ఉన్నారని నేటికీ రేషన్ కార్డు, ఇల్లు వాకిలి లేకుండా సంచార జీవులుగా ఉంటూ కనీసం ఆధార్ కార్డు లేని కుటుంబాలుగా ఉన్నాయన్నారు. ఈ దేశంలో ఎస్సీల జనాభా తగ్గట్టుగా 15%, ఎస్టీల జనాభా తగినట్టుగా 07%0, దేశంలో ఐదు శాతం లేని అగ్రకులాలు 10 శాతం రిజర్వేషన్లు తీసుకుంటే, ఈ దేశ మూలవాసులు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడికి గురవుతూ, దుర్భర జీవితాలు గడుపుతున్న బీసీలకు వాళ్ళ జనాభా తగినట్టు రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీసీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ సామేల్ ఎం.ప్రకాష్ కరత్, కే అరుణ్ కుమార్ అడ్వకేట్, పి.జగన్, ఆలేటి ఆటం, ఎ. వెంకటేష్, ఎన్.పురుషోత్తం, యం.ఆనంద్, ఏ.వీరేశం, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఏ.తరంగ్, బోడ.వంశీ, నరసింహ, లెక్చరర్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట్ జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ కుస్తీ ఎంపిక పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా గురువారం అండర్ – 14, 17 బాలికల జిల్లా స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాల చెందిన బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, పీఈటి డి రమాదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొడిసెల రాజేష్, ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి యాకుబ్ ఆలీ లు మాట్లాడుతూ, ఈ పోటీల్లో అండర్ 14, 17 విభాగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ లు సాంబమూర్తి, తిరుపతి, మమత, స్వరూప, దీపిక, మహేష్ లు పాల్గొన్నారు.

# ఇద్దరు రైతుల ఆత్మహత్య

## సిద్దిపేట జిల్లాలో విషాదం

**దుబ్బాక :** అప్పుల బాధతో యువ రైతు పు రుగుల మం దు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ విషా దకర ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాకలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. దుబ్బాక పట్టణానికి చెందిన జమునగారి ప్రవీణ్ (33) వ్యవసాయంతోపాటు వరి కోత యంత్రం డ్రైవర్గా పనిచేస్తూ.. భార్య, ఇద్దరు పిల్లలతోపాటు తల్లిదండ్రులను పోషించుకుం టు న్నాడు. సాగుకోసం బోరు బావులు తవ్వించాడు. ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో సుమా రు రూ.10 లక్షల వరకు అప్పులయ్యా యి. ఓ పక్క వ్యవసాయానికి చేసిన అప్పులు పెరిగిపోవడం, మరోపక్క కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బం దులు ఎదురుకావడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ఈ క్రమంలో ప్రవీణ్ శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నా డు. కేసును దర్యాప్తు చేస్తున్నట్టు దుబ్బాక ఎస్సై కీర్తిరాజు తెలిపారు.

# జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో మహిళా కబడ్డీ సౌత్ జోన్ జట్టు ఎంపిక..

**ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ బాలు నాయక్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడడం వలన మనసు, శరీరం దృఢంగా మారుతాయని, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సెలెక్షన్ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ యన్.యఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చీఫ్ సెలెక్టర్గా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కబడ్డీ టీమ్ కెప్టెన్, సీనియర్ మేనేజర్ పి. సతీష్ కుమార్ వ్యవహరించారు. విభిన్న కళాశాలల నుండి సుమారు 80 మంది మహిళా క్రీడాకారిణులు, ఫిజికల్ డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారిణులు వినాయక మిషన్ ఫౌండేషన్, బెంగళూరులో అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు.

# ఫైనాన్స్ వేధింపులు తాళలేక

**సిద్దిపేట :** ఫైనాన్స్ వేధింపులు తాళలేక రైతు ఆత్మ హత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా కేంద్రం సమీపంలో ఎల్లుపల్లిలో చోటు చేసుకున్నది. సిద్దిపేట త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లుపల్లికి చెందిన ఐరేని మల్లేశం (30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. రెండేండ్ల క్రితం ఇంటి కోసం ఫైనాన్స్ కం పెనీలో లోన్ తీసుకు న్నాడు. తర్వాత రెండుఇఎంఐలు కట్టకపోవడంతో వారి వేధింపులు అధికమ య్యాయి. ఈక్రమంలో పొలం వద్ద ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

# కాలనీలో కబ్జాల సమస్యల పరిష్కరించని ఎమ్మెల్యే, కార్పొరేటర్..

**పార్కు స్థలాల కబ్జా విడిపించమని ఎందుకు అడగలేదు?**

**కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం గోపాల్ నగర్ కాలనీలో గత ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురైన పార్కు స్థలాలను విడిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ, అసోసియేషన్ సభ్యులుగా ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు ఒక లేఖ ఇచ్చి ఉంటే బాగుండేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యేను గోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు కలిసి తమ సమస్యలను పరిష్కరించమని కోరగా, దానికి ప్రతిస్పందనగా శివ చౌదరి ఈ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రజలకు, అసోసియేషన్ సభ్యులకు ఇచ్చిన వాగ్దానాలను వారికి గుర్తు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులకు సూచించారు. వాగ్దానాలు గుర్తు చేయాలి... ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కేవలం అసోసియేషన్ సభ్యులమని చెప్పుకోవటం వలన ఉపయోగమేముంది ? అని ఆయన ప్రశ్నించారు. గోపాల్ నగర్‌లో కనీసం ఒక గుడి, బడి, ఆట స్థలము, పార్కు కూడా లేని విషయం ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఉన్న సమస్యలను పరిష్కరించమని ఒత్తిడి చేయాల్సింది పోయి, మళ్ళీ ఇప్పుడు కొత్త సమస్యలు సృష్టించడం వలన ప్రయోజనం లేదన్నారు. గోపాల్ నగర్ కాలనీపై, ప్రజలపై ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు నిజంగా ప్రేమ ఉంటే, గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం, కబ్జా అయిన పార్కు స్థలాలను విడిపించి ప్రజలకు అందించడం ద్వారా హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ కోసం ఇచ్చిన హామీలను అమలు పరచమని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను అడగాలని సూచించారు. బి.ఆర్.ఆర్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు హామీ విషయాలను గాలికి వదిలేసి, ఆ అంశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దృష్టికి, గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు, గోపాల్ నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను తీసుకెళ్తామని, పరిష్కారం కోసం కృషి చేస్తామని శివ చౌదరి స్పష్టం చేశారు. తమ తప్పుడు వాగ్దానాలపై తాము పోరాటం చేస్తామని, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని గాదె శివ చౌదరి ఉద్ఘాటించారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ ఎస్ జోష్..

**ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ లో స్థానిక నాయకులు, సిద్దిపేట నుండి పరిశీకుల బృందంతో కలిసి బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎలాంటి లాభాలు లభించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్) నాయకత్వంలోనే అభివృద్ధి కొనసాగిందని, తద్వారా వచ్చే ఉపఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఓటు వేయాలని తాము సంకల్పించామని తెలిపారు.

# కాలనీలో సమస్యలు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌కి కాలనీ వాసుల వినతి..

**సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తా.. వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబెద్కర్ నగర్ లో డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్, మంజీరా వాటర్ కు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పగిలిన మ్యాన్ హెూల్స్ స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేస్తామని అన్నారు. అలాగే కాలనీలోని కొన్ని గల్లీలలో మంజీరా వాటర్ ప్రెజర్ రావడం లేదని కాలనీ వాసులు తెలుపగా, జల మండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బోయకిషన్, బప్పిరప్ప, మంగలి వెంకటేష్, రంగ స్వామి, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999